మేఘమాలికలతో, తరుణ చంద్రికలతో దోబూచు లాడుతున్నట్టుగా వున్న అరంతస్థుల ఆ భవనం ముందు నుంచున్నాడు విజయ్. చంద్రుడిని చూసి ఉప్పొంగిన సాగరం లాగా ఉప్పొంగిందతని మనస్సు.

"ఈ యిల్లు నాది! ఇక్కడ నా కన్న తండ్రి వున్నాడు. అంతరంగాన్నించి అభిమానాన్ని పంచే నాన్నమ్మ వుంది. తన రక్తం పంచుకు పుట్టిన తన కన్న కొడుకున్నాడిక్కడే. ఎన్ని అవమానాలయినా సరే భరించి వాడిని కన్నతల్లిలా పెంచే ఆ అమ్మాయి వుంది. సోదరుడు కాకపోయినా సమాన తమ్ముడున్నాడు. యీ భవంతిలో, యీ ఐశ్వర్యంలో, యీ భాగంలో తనకీ భాగం వుంది."

అలా అనుకోగానే అతని మనస్సులో మబ్బులు కమ్మినయ్. విషాదరాగం పలికే

అతను మంజుప్రియని మోసం చేశాడనీ అనుకుంటున్నాడు. ఆ క్షోభలో అంతా

కుని చూసుకునేందుకయినా వెళ్ళరా!' అన్నాడు రంగా.

ఆ ఆఖరి మాటలు విజయ్‌పై బాగా పనిచేసినయ్.

అతని మనస్సులో నిద్రాణంగా వున్న పితృ ప్రేమని తట్టి లేపినాయ్. "అవును తను కన్న కొడుకు.... తన -అరుణ అనురాగాల పంట. తను పైలా పచ్చీసుగా వయస్సులో పరిచయమై తన గుండెల్లోని కోరికలని పండించిన అరుణ రక్తాన్ని పంచుక పుట్టిన బాబు ఎలా వున్నాడు! తనలా వున్నాడా! అరుణలా వున్నడా?

# బుజ్జి బుజ్జి పాపాయి

## యామినీ సరస్వతి

వీణలా అయింది మనస్సు వెంటనే రంగా మాటలు గుర్తుకొచ్చాయ్ అతనికి.

'విజయ్! నీ తండ్రి కర్కోటకుడు. నా చెల్లెల్ని ప్రేమించి నట్టు నటించి, నీ పుట్టుకకి కారణమయ్యాడు. నీవు గర్భంలో పెరుగుతున్నావని తెలియగానే మమ్మల్ని పురుగుల్లాగ చూసి తరిమేశాడు. ఏ శక్తీ లేని మేం అవమానాగ్నికి బలై పోయాం. మీ అమ్మ అవమానాన్ని భరించలేకకృంగి కృంగి చనిపోయింది. నువ్వు నీతండ్రిపై పగ తీర్చుకుని నీ తల్లి ఆత్మకు శాంతి చేకూర్చుతావో లేదో నీ యిష్టం. అతన్ని చంపద్దు హింసించు. నీ తమ్ముడు కృష్ణ అచ్చు నీలాగే వుంటాడు. అతనలా ఆ యింట్లోకి వెళ్ళు. డబ్బు దోచుకునిరా. తండ్రికొడుకులమధ్య పోరాటం మొదలవుతుంది. ఇప్పటికే రాజీవ్ కృష్ణ కొడుకని.

మదన పడుతున్నారు. ఈ దొంగతనాలు వీళ్ళనింకా బాధిస్తాయి...."

రంగా అలా చెప్పినా విజయ్ అందుకు అంగీకరించలేదు. ఎక్కడో అంతరాంతరాల్లో వుండే ఆత్మీయత అతన్ని ఆ పనికి సుముఖుడిని చెయ్యలేదు. కానీ రంగా పెంచిన పెంపకం-నిత్యం దొంగతనాలలో దోపిడీలలో మొద్దుబారినమనస్సు-ఎప్పుడూ ప్రతీకారాన్నే వాంఛించే మనస్తత్వం విజయ్‌ని యీ 'నటన'కి సుముఖుడిని చేసింది.

'విజయ్! నువ్వు అరుణకి దూరం కావటానికి కారణం నీ తండ్రే! నీకే యీ ఆస్తిలో భాగంవుంటే అరుణ అలా పేదరికానికి బలి అయిపోయేదా? సరైన వైద్యం లేక ప్రసవ సమయంలోనే చనిపోయేదా? బాగా ఆలోచించు పోనీ..నీ కన్న కొడు

తన పోలికలతో అరుణఅందంతో బంగారు బాబులా వున్నాడా? ఎలా వున్నాడు.?'

బాబు ఆలోచనలు మనస్సులో మెదలగానే అతని మనస్సు రాగ రంజితమైంది. వెన్నెపొదుపుకు విచ్చుకునే కలువ మొగ్గలా అయింది. మంచు ముత్యానికే తళతళలాడే తామర పువ్వులా అయింది. గోర్వెచ్చని ఎండకే తళ తళలాడిపోయే సూర్యకాంత మణిలా అయింది. ఆ భావనే గొప్పగా వుంది. ఏడాది నిండి రెండో ఏడులో ప్రవేశించిన ఆ ముద్దులమూటని చూడాలనే ఆ కాంక్షే అతని మనస్సుని నృత్యం చేసేంతగా కదలించింది.

అందుకే రంగా ఆడమన్నట్టుగా నటించేందుకు తయారై వచ్చాడు." ఆ యింట్లో కృష్ణలాగా ప్రవేశిస్తాడు.... దర్జాగా' హుందాగా, ఠీవీగా ప్రవర్తిస్తాడు కృష్ణలా



జనప్పెట్టైని తెరుస్తాడు. సర్వస్వం దోస్తాడు. కానీ అదంతా రంగా కోసం. తనకోసం? తనకోసం?...."

తండ్రిని చూస్తాడు. ఇన్నేళ్ళుగా మూసుకుపోయిన ద్వారాల్ని తెరుస్తాడు. తమ్ముడి ఫోటోనయినా చూస్తాడు. ఎదురెదురుగా పడకపోయినా తమ్ముడిని తర్వాత చూడగలడు. నానమ్మని చూస్తాడు. తన నోముల పంటని కళ్ళారా చూసుకుంటాడు.

వాడి నెత్తుకుని ఆడి పాడి అల్లరి చేస్తాడు. వాడిని ఎత్తుకుంటే ఎలావుంటుందో? తన మనస్సు పరవళ్ళు తొక్కుతుందో? తన్మయత్వంతో మూగపోతుందో?

ఎలావుంటాయి ఆ అపురూప క్షణాలు. పదేపదే తను కృష్ణలాగా చూపి వెళ్ళొచ్చు. పుత్ర మమకారాన్ని పండించుకోవచ్చు" ఆ ఆశతో వచ్చాడు విజయ్.

"ఎక్కడికెళ్లారు బాబూ! రెండు రోజులుగా మీరు యింటికే రావడం లేదని పెద బాబుగారు ఆందోళన పడుతున్నారు!" గేటు ముందు నుంచుని తన ఆలోచనలో మునిగిపోయిన విజయ్ ఆ పలుకరింపుతో ఉలికి పడ్డాడు. చప్పున ఊహాలోకాల్లోంచి బయట పడ్డాడు ఎదురుగా ధర్మయ్య—కన్నతల్లికి కరువైన కృష్ణని తన చేతుల్లో పెంచిన ధర్మయ్య.

'ఊ' అన్నాడు విజయ్. గేటు దాటి ఆ విశాల ప్రాంగణంలో అడుగు పెట్టాడు. పుట్టిన దాదిగా దాది పెంపకంలో విదేశాల్లో పెరిగి తొలిసారిగా తల్లిగడ్డ తెలుగు గడ్డపై కాలు మోపే వ్యక్తిలా అనుభూతిచెందాడు. "ఈ విశాల విశ్వంలో తనదంటూ చెప్పుకోవడానికి జానెడు స్థలం లేదు. కానీ పోరాడితే యీ భూమిలో తనకీ వాటా వస్తుంది. ఈ యింట్లో స్థానం లభిస్తుంది. కానీ తనకు ఆ అదృష్టం లేదు. ఆయోగం లేదు తాను తానుగా నిలబడితే స్వాగతం పలికేది తండ్రి; సోదరుడు కాదు, న్యాయస్థానం. కారాగారం తనని ఆహ్వానిస్తాయి. అందుకే తనెప్పటికీ అజ్ఞాతంగానే వుండిపోవాలి"

ఉస్సూరు మన్నాడు విజయ్.

గేటుకీ యింటికీ మధ్య విశాలమైన గార్డెన్. రంగు రంగుల పూలమొక్కలు. ఎత్తైన అశోకాలు.... కొబ్బరి చెట్లు.... మండు వేసంగిలోనయినా చల్లదనాన్ని కురిసేలా వుంది.... ఇంటి ముందుకి వచ్చి స్ప్రింగ్‌డోర్ హేండిల్ ముట్టుకున్నాడు. మంచు ముక్కని అధాత్తుగా స్పృశిస్తే కలిగే అనుభవం.... ఒళ్ళంతా జల్లుమంది.

ఈ ఆత్మీయస్పర్శ మనుషులకే కాదు ఇంటికీ వుందా అనుకున్నాడు విజయ్.

తలుపు తీసుకుని లోపలి అడుగు పెట్టగానే ఎదురుగా సోఫాలో కూర్చున్నారు నాగభూషణం గారు... "ఎక్కడికి వెళ్లేవ్ కృష్ణా.... రెండు రోజులుగా యింటికే రాలేదు..." ఆప్యాయత తొలకరి జల్లులా వర్షించింది.

గుండె గొంతుకలోకి వచ్చినట్లైంది విజయ్‌కి... ఈయనా తన తండ్రి....తన జన్మ కారకుడు. ఎన్నోసార్లు చూశాడీయన్ని.. కానీ యీయనే తన కన్నతండ్రి అని తెలీదు... ఎంత చిత్రంగా వుందీ సన్నివేశం! ఏమిటి తన గుండెల్లో యీ ఆరాటం? ఎగసి ఎగసి పడుతున్న అలలాగా మనస్సు కెందుకీ పరవళ్ళు? ఇదేనా ఆత్మీయత? ఇదేనా మమకారం? తను ఇన్నేళ్ళు జీవితంలో దేనికి నోచుకోలేదు. వెన్నెల కిరణాల్లాంటి యీ చూపులకి. మలయ పవనం లాంటి యీ ఆత్మీయతకి. కర్పూరపు పలుకుల్లాంటి యీ పలుకులకి దూరమైన తన జీవితమేం జీవితం? దీనికి కారణం ఎవరు? వ్యక్తిపై వ్యవస్థా? కొలనులోని నీటిలా కదిలాయి ఊహలు.

'అలా వున్నావేం?'

మళ్ళీ ప్రశ్నించేరు నాగభూషణంగారు

అంతలో వచ్చింది రమాదేవి. రెండు రోజులుగా ఇంటికి రాని మనవడిని చూడగానే ఆమె మనస్సు రెప రెప లాడింది. దగ్గరిగా వచ్చి అతన్ని ఆప్యాయంగా ముట్టుకుంది. చెంపలు రాస్తూ 'కన్నా! ఎక్కడికి వెళ్ళేవురా బాబూ! ఈ చేతుల్తో పెంచిన మీ నానమ్మ నిన్ను చూడకుండా రెండు రోజులు ఎలా వుండగలుతుందను కున్నావురా? మరీ యింత మొండిగా తయారవుతున్నావేం? నీ మనస్సులో మా కోప్పె స్తోందా— నా పెంపకంలోనే లోపం వుందా కృష్ణా! ఇదేం బావు లేదురా బాబూ! ఇంకెప్పుడూ యిలా చెప్పకుండా యిల్లు విడిచి వెళ్ళనని నా చేతిలోచెయ్యేసి చెప్పరా బాబూ!' అంది....

చప్పున అతని కళ్ళలో నీరు తిరిగింది. బలవంతాన నిగ్రహించుకున్నాడు. గంగా ప్రవాహంలా ముంచెత్తిన ఆ అనురాగానికి తరతరలాడి పోయాడు విజయ్.

ఎక్కడి యీ ఆప్యాయత! ఎక్కడి ఆ యాంత్రిక జీవనం! తను ఎంత మధుర జీవనానికి దూరమయ్యాడో యీ క్షణాన తెలుస్తున్నది! ఈ అనురాగ నిలయానికి దూరం చేసిన తండ్రిదా తప్పు? తననంత కర్కశంగా, యాంత్రికంగా, పెంచి, కఠిన శిల్పంగా తయారు చేసిన రంగాదా తప్పు? తప్పా అది? ఉహూం నేరం? కన్పించని, చట్టానికి, న్యాయ స్థానానికి దొరకని నేరం? శిక్ష తప్పించుకుని సమాజాన్ని వెర్రిగా నవ్వి హేళన చేసే నేరం!

'నానమ్మా!' గుండెల్లో పొంగిన లావా అమృత వాహినిగా రూపు మార్చుకుంది. అమూదక్షరాలూ అతని హృదయాన్ని ప్రేమ ప్రవాహంలో తడిపేశాయి.

'పద! స్నానం చేసి కమ్మని భోజనం చేసి హాయిగా నిదరోదువు గానీ! తల చూడు ఎలా మాసి, రేగిపోయిందో!' అతని జుత్తులో వేళ్ళుజొనిపి ఆప్యాయంగా అంది రమాదేవి. విజయ్‌కి అమృత స్నానం చేస్తున్నట్టుగా వుంది. అదీ అనురాగామృతం.

వెళ్లమన్నట్టుగా చూశాడు నాగభూషణం.

మనవడి భుజాల చుట్టూ చేతులు వేసింది రమాదేవి. ఆమెకి రెండు రోజులుగా మనవడు కన్పించక కన్పించేసరికి ఎన్నో సంవత్సరాల నాడు తప్పిపోయి తిరిగి దొరికి తనకై తను యింటికి వెతుక్కుంటూ వచ్చినట్టుగా వుంది. ఒక్కో గడప, గది దాటుకుంటూ వెళుతున్నారిద్దరూ. విజయ్‌కి ఆ యింటి గోడలని అంగుళం అంగుళం ముట్టుకుని చూడాలన్నంత ఆవేశం. ఆస్పర్శ ననుభవించాలన్న ఆరాటం, ఆప్రేమలని శాశ్వతంగా పొందాలన్నంత ఆవేశం త్రివేణి సంగమంలా తొందరిస్తున్నాయి. మనస్సు ఆలోచనకీ ఆచరణీయానికీ, ఆప్యాయతకీ ఆవేశానికీ మధ్య గుడుసుళ్ళు పడుతున్నది.

* * *

గాలిలో తేలిపోయే దూది పింజల్లా తేలిపోతుంది మనస్సు. నానమ్మ దగ్గరుండి తలకు పోయించింది జన్మ జన్మల మాలిన్యం తొలిగి పోతున్నట్టుగా అనిపించింది. తలార స్నానం చేయటం కూడా ఓ మధురానుభూతి అని తెలిసేది కాదు యిలా యిప్పుడు యీ యింటికి రాక పోయి వుంటే! జీవితంలో ఎన్నెన్ని ఆనందాలున్నాయి! ఆప్యాయతలున్నాయి! అనురాగాలున్నాయి! ప్రతి క్షణమూ ప్రతి సన్నివేశమూ ఓ మధుర కావ్యంగా మలుచుకోగలిగే బ్రతుకులెంత ధన్యం! తను వీటి అన్నిటికీ దూరమయ్యాడు.

దీనికి కారణం ఎవరు?

తన తండ్రిని అంతగా ప్రేమించి అంతస్థులు చూసుకోకుండా తనని కాను అర్పించిన తల్లా? నిర్దాక్షిణ్యంగా ప్రేయసిని వదిలేసిన తండ్రా? తర్వాత తననలా పెంచిన మేన మామా?

ఎవరూ కాదేమో! ఇదంతా మానవ మనస్తత్వాలతో, జీవితాలతో, సెంటిమెంట్లుతో ఆడుకునే విధి కారణమేమో! లేకపోతే తన దౌర్భాగ్య జాతకం కారణమా?


భోజనం చేసి కృష్ణ గదిలో పడుకున్న విజయ్ మనస్సు పరిపరి విధాల పోతున్నది. అలా అలాఆలోచనలు సాగిసాగి మనస్సు తమ్ముడిపై నిలిచింది.

గదినంతా పరిశీలిస్తే కృష్ణ కళాత్మక హృదయానికి అది ప్రతిబింబంలా వుంది. నీలి డిస్టెంపర్ రంగులో లేతనీలి రంగులో అస్పష్టంగా మెరుస్తోన్న వాల్ డిజైన్స్. వాటిని అలంకరించిన రంగు రంగుల ఆయిల్ పెయింట్స్....

ఓ మూల వీణ.... తమ్ముడు సంగీత ప్రియుడా! గుండెలు ద్రవించేలా సంగీత ఝరుల్ని ప్రవహింప జేస్తాడా?

తమ్ముడెలా మాటాడతాడో తనెదురైతే. ఫిల్ములో అతని నడక, ధోరణి తను చూశాడు. అతని గొంతు విన్నాడు. అతను నవ్వే విధానం, తల దువ్వుకునే తీరు భోజనం చేసే పద్ధతి అన్నీ ఓ మధుర మూర్తిని పరిచయం చేశాయి తనకి. తెరపై అవన్నీ చూస్తోంటే తన గుండెలో రసస్పందనలు పురకలెత్తాయి.

అతన్ని చూడాలని, ఆప్యాయంగా పలుకరించాలనీ, గుండెలకేసి హత్తుకోవాలనీ బలీయమైన కోర్కె రగిలింది. కానీ అదెంత అసాధ్యం.... తను కనీసం అతన్ని తెరపై చూశాడు. అతనికా



దృష్టం కూడాలేదు. ఒకే తండ్రి కొడు
లయినా తమ యిద్దరి మధ్యా ఎంత
్యత్యాసం!

విజయ్ ఆలోచనలని చెల్లా చెదురు
స్తూ పసివాడి ఏడ్పు వినిపించింది.
గొంతు వినగానే ఉలికి పాటుకి లోన
్యాడు విజయ్.

ఆ గొంతు....

ఆ లేత గొంతు....

అది.... అది.... తన రక్తాన్ని పంచుక
ట్టిన బాబు కమ్మని కంఠం-తను, అరుణల
నురాగాల సంకేతం. తమ ప్రేమ
పతిబింబం....

చప్పున లేచి కూర్చున్నాడు విజయ్.

అతని గుండెల్లో అనురాగం ఉవ్వె
్తన ఎగిసి పడుతున్నది. ఎప్పుడెప్పుడు
ిడిని-తను కన్న తండ్రని చూస్తానా అని
నస్సు ఉవ్విళ్ళూరింది.

మంచం దిగేరు.

ఒక్క అడుగులో తలుపులు తీసుకుని
రండాలోకి వచ్చాడు విజయ్..అక్కడ....

* * *


"చీ-చ్చీ-చ్చీ..." ముద్దుగా అంటు
్నది ప్రియ.. ఆమె చేతిలో ఏడాది
ండిన బాబు.. పచ్చని పసిమిలో, బంగారు
యని తలదన్నే రంగులో, వుంగరాల
ంగురులతో, పెద్ద పెద్ద కళ్ళతో, చక్కని
ుక్కుతో, ఎర్రని బుల్లి పెదాలతో, మొన
ిలిన గడ్డంతో, బూరె బుగ్గలతో ముద్దుగా
ద్దుగా బాబు....

ఒక్క క్షణంలో వాడి బొమ్మ విజయ్
నస్సులో ముద్ర పడింది. గుండె
ంతులోకి ఎగిసి పడింది. తొలిసారి
ాగర గర్భంలోంచి వెలువడి వస్తోన్న
ంద్రోదయంలా అతని ఎదలో పుత్ర
ాత్సల్యం పెల్లుబి ంది.

'బాబూ!' మనస్సంతా పూజారాధనకి
్ద్ద పరిచిన పువ్వుల జంటగా చేసినట్టుగా
ిలిచాడు విజయ్. ఆ క్షణంలో అతని
ుఖం వింత కాంతితో నిండి పోయింది

చప్పున యిటు తిరిగింది ప్రియ.

'నువ్వా!' ఆమె కంఠంలోంచి అయి
అప్రయత్నంగా శబ్దరూపం దాల్చింది.
నువ్వు బాబుని పిలుస్తున్నావా?' అంది
ునహనంగా.




'ప్రియా!' తడబడ్డాడు విజయ్.
'బాబుని యిలా యివ్వు.. నేను ఏడ్పుని
మాన్పిస్తాను-'

'నువ్వా!.... బాబుకి నీ స్పర్శ గిట్టదు.
వాడికి నువ్వంటనే అసహ్యమేమో నిన్ను
చూడగానే కెవ్వుమంటాడు. నువ్వెత్తు
కుంటే గిల్లిఏడ్పించినంతగా ఏడ్చేస్తాడు!'
అని తిరిగి వాడిని లాలించ బోయింది.
ఇంత సేపూ బాబు ఏడుస్తూనే వున్నాడు.

ఆ ఏడ్పు వింటుంటే అతడి మనస్సు
తంతరలాడి పోతున్నది. కనులెదుట
ఆత్మీయులని ఉరి తీసివేస్తున్నంతగా బాధ
పడి పోతున్నాడు.

'ప్రియా! బాబుని ఒక్కసారిఅందివ్వు'

'హూఁ ఎన్నిసార్లు చెప్పాలి? వీడు నీ
కొడుకైనా నా కొడుకే. తల్లికి చేసిన
అన్యాయానికి వీడు నీ స్పర్శని ద్వేషిస్తు
న్నాడు. పిల్లలు, దేవుళ్ళు ఒక్కటే! వాళ్ళు
పాపాల్ని భరించలేరు-'

దెబ్బ తిన్నట్టుగా చూశాడు విజయ్.
అతనిలో అహం, పట్టుదల శీర్షమెత్తుకొని
నిలిచాయి. మొదటి నుంచీ అలవాటైన
అనుకున్నది సాధించేదాకా వదలని పట్టు
దల అతన్ని తొందర పెట్టింది.

చప్పున ఆమె చేతిలోంచి బాబుని
అందుకున్నాడు. 'ఊహూ' బలవంతంగా
లాక్కున్నాడు.

ఆ తొందరపాటు చర్యకి బాబు కెవ్వు
మన్నాడు. మరింతగా గొంతు పెంచి
చప్పున విజయవైపు ముఖం తిప్పి
తక్కున ఏడ్పు ఆపేడు. బొమ్మ కోసం
ఆరాటపడి ఏడ్చే పిల్లవాడు అది చేతికి
దొరకగానే ఏడుపు మానినట్టు, కొండలు
దూకి, కోనలు దాటి, పూళ్ళుదాటి, ఏళ్ళు
దాటి, తుప్పలు దాటి, తిప్పలు తిరిగి
ప్రవహించి ప్రవహించి రసించి రసించి
సముద్రుని చేరుకున్న నది శాంతించి
అందులో కలసిపోయినట్టు బాబు విజయ్
స్పర్శకి, ముఖదర్శనానికి తన ఏడుపు
మానేడు.

తొలిసారిగా వాడి నెత్తుకోగానే నెత్తురు
గోళాలన్నీ ప్రేమ కాసారాలయ్యాయి.
నరాలన్నీ వలపు రహదారులయ్యాయి.
అణువణువూ ఆత్మీయతకి అంతరంగ
మైంది. చూపులన్నీ వలపు వాహినులు
అయ్యాయి.

చప్పున ముద్దాడేడు విజయ్.

బాబు కిలకిల నవ్వేడు. గిలిగింతలు
పెట్టి మరీ నవ్వించినంతగా గలగల
నవ్వేడు. వాడి కన్నులు మిలమిలా మెరుస్తూ
విజయ ప్రేమగీతికల్లా తళతళలాడేయి.

ఆశ్చర్యంగా చూస్తోంది ప్రియ.

ఆమెకేమీ అర్థం కావటంలేదు.

అంతా వింతగా వుంది. చిత్రంగా
వుంది.

ఏమిటీ సన్నివేశం అనుకుంది.

వీడు వీడు కాడా? మారిపోయాడా
క్షణంలో- కృష్ణ కృష్ణ కాడా? బాబు
స్పర్శలో పునీతుడై పోయాడా? మనిషి
అయ్యాడా? మనస్సున్న మనీషిఅయ్యాడా?
అనుకుంది.

"నవ్వరా బాబూ! నవ్వు.

లోకంలో దుఃఖమనేదే లేనట్టుగా
నవ్వరా బాబూ!

దుఃఖ వీచికలే వీచని సుఖసంతోషాల
స్వర్గాధిదేవతలా నవ్వరా బాబూ!

నా గుండెల్లో వెన్నెల్లు పండేలా
నవ్వరా!

తొలకరి జల్లులా నవ్వుల్ని కురియించరా!

నా పాపాలు నశించేలా నీ నవ్వులతో నన్ను అభిషేకించరా!

తొలిసారి భూమ్మీద కాలుమోపే కువ్వాయిలా, మొదటిసారి దేవుడిని చూసిన పాపాయిలాగా నవ్వరా!"

విజయ్ గొంతు మూగపోయింది. చూపులతోనే బాబుని అభిషిక్తుడిని చేస్తూ కనులతో తడుముతూ ఆనందిస్తున్నాడు. కానీ గుండె రాగాలాపన చేస్తున్నది.

బాబు కిలకిల నవ్వుతున్నాడు.

విజయ్ బాబుని పదేపదే ముద్దాడుతున్నాడు.

భుజంపై వేసుకున్నాడు.

చందనంకన్నా చల్లగా, పూవుకన్నా మృదువుగా, చంద్రికకన్నా మనోహరంగా, అమృతంకన్నా ఆత్మీయంగా వున్న, ఆ స్పర్శా సౌఖ్యాన్ని, ఆ తండ్రీ కొడుకులు ఇద్దరూ అనుభవిస్తున్నారు.

ఇద్దర్నీ వింతగా-ఇది ఎనిమిదో విడ్డూరంగా గమనిస్తోంది ప్రియ.

పది నిమిషాలు గడిచాయి.

పరమ పవిత్రంగా కన్యాకుమారిలో దేవ సన్నిధానంలో గడిపిన మహనీయునిలా అనుభూతించాడు విజయ్.

సాగరసంగమ మధురిమానంద చంద్రికా రసడోలికల్లో సుఖాయి అయ్యాడు బాబు

బాబుని తీసికెళ్ళి ప్రియ గదిలో పడుకోబెట్టాడు విజయ్. ఒక్కసారి అలా దగ్గర్లో నుంచుని బాబుని- నిద్రపోతున్న బాబు నిద్రాముద్రిత సౌందర్యాన్ని కనులారా చూసుకున్నాడు. అతని గుండె రసవాహిని అయింది.

అతని వెన్నంటి వచ్చిన ప్రియ ఆశ్చర్యంలో ఉక్కిరి బిక్కిరవుతూ 'థాంక్స్' అంది విన్పించి విన్పించనట్టుగా. జన్మకి సరిపడ్డ ఆనందానుభూతుల్ని పొందిన వాడిలా విజయ్ ఒక్కసారి ప్రియని నిలువునా తన చూపులలో స్పృశించి గదికి వెళ్ళిపోయాడు.

ఒక నిర్ణయానికి వచ్చేశాడు విజయ్!

ఇది అనుభూతుల స్వర్గం. అందాల హర్మ్యం. ఆనంద నిలయం. ఆత్మీయతల ఆలయం. ఇక్కడ తనో అతిథి. తన

## "సాక్షరాక్షసా"

ప్రమిదలో తైలం
తన అణువణువూ
నిస్సారమైన 'వత్తి'కి దత్తం చేసి
నిస్సత్తువుగా తరుగుతూ
వెలుగు కీర్తిని
వత్తికి అందిస్తోంది
ప్రజా జీవనంలో
ప్రజ్ఞా ప్రాభవాలను
అనాగరిక రాజకీయ
'వత్తి'దులకు ధారాదత్తం చేస్తూ
ప్రతిభ అడుగంటు చేసే
సాక్షరాక్షస తిమిరం తొలగాలి
విజ్ఞాన జ్యోతులు వెలగాలి.

—జె. ఎస్

ప్రతి చర్యా ఓ నటన. కృత్రిమత్వం గూడు కట్టిన నటన. తన కిక్కడ స్థానం లేదు. తన యీమకాం బొత్తిగా అశాశ్వతం ఈ అందాలు, ఆనందాలు, ఆప్యాయతలూ తనవి కావాలనుకోవడం వెర్రి. తను ఆ అదృష్టానికి నోచుకోలేదు.

ఏనాడో తన జీవితం వక్రమార్గం పట్టింది. దాన్నిండా ముళ్ళు రాళ్ళు పరిచాడు రంగా. లోకంలో తల్లి చనిపోయినా మేనమామ బ్రతికుండాలంటారు. కానీ అది తన విషయంలో ఎంత అబద్ధం.. తన తల్లిని ఆ దుర్గతికి తనూ, తన తండ్రి, తాత కారణం అన్నట్టుగా ఈకుటుంబంపై పగ సాధించడానికి తనని విషమయం చేశాడు రంగా!

ఛీ! ఛీ! తన బ్రతుకో పాపు అయింది. అతని చేతిలో తనో తూటా అయ్యాడు.

జరిగిందేదో జరిగింది. ఇంకా తను మనసు విడని పసిపాపే అనుకుంటున్నాడు రంగా! అనుకునే-శాశ్వతంగా ఆ అజ్ఞానంలోనే వుండనీ.

ఈనాడు ఈ పసి బిడ్డ తన మనసులోని పాపాన్ని శాపాన్ని ప్రక్షాళనం చేశాడు. అతని చిరు నవ్వుల దొంతర్లలో తన బ్రతుకు పునీతం చేశాడు. అతని బంగారు స్పర్శలో ఇనుము లాంటి తన మనస్సు పూవులా మారిపోయింది.

ఈ మార్పు తాత్కాలికం కాకూడదు.

ఈ బోసి నవ్వుల బాబు చిరు నవ్వులు యీ యింటి కాంతులు కావాలంటే, తన తండ్రి, తమ్ముడు, కుమారుడు సుఖ కాంతులతో వెలుగొందాలంటే తను శాశ్వతంగా దూరం కావాలి. కృష్ణ మాత్రమే యీ మధురానగరిలో తిరగాలి! అవును- యీ యింటి పరిసరాలపై తన నీడకూడా పడకూడదు

మనిషి బ్రతుక్కి ఐశ్వర్యం అక్కర్లేదు. కడుపు నిండేందుకి పిడికెడన్నం చాలు. అందుకోసం యీ దోపిడీలు దొంగతనాలు అక్కర్లేదు. కష్టిస్తే వచ్చే పిడికెడన్నం యిచ్చే తృప్తి మరేదీ యివ్వదు.

ఆ బ్రతుకెక్కడైనా వుంది. దాన్ని సులువుగా సాధించొచ్చు.

ఈ అందరికీ దూరమై వీళ్ళ బ్రతుకుల్ని వీళ్ళనే బ్రతుకనివ్వాలి. అంతే! అదే తుది నిర్ణయం."

విజయ్ ఆ నిర్ణయానికి రాగానే అతని మనస్సులో ప్రశాంతి నెలకొంది. కృతనిశ్చయంలో అతను గడపదాటివచ్చేశాడు.

## జీవితం

జీవితం ఒక అధ్యయనం
ఆశారంజిత ఇంద్రచాపం
అనంత అభిలాషల సల్లాపం
ఆత్మోన్నతికి ఆది కలాపం!
జీవితం ఒక స్థిర ప్రవాహం
మధుర శీతల దాహం
కొన్నాళ్ళు ఉత్సాహం.
కొన్నాళ్ళు నిరుత్సాహం
అనేక విచిత్ర భవనం!
జీవితం రవిచంద్రుల ప్రకాశం
గ్రహ నక్షత్రాల వికాసం
చీకటి వెలుగుల నివాసం
ముక్తికి అనంత గగనం
జీవితం ఒక అధ్యయనం!

—వై.బి. వెంకట్రాజు